క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



అనుమసముద్రంపేట: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు షేక్ ఖాదర్ వలి, పచ్చిపాల రఘు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు.

ఖాళీ స్థలాల లీజుకు టెండర్లు

ఆత్మకూరు: పట్టణంలోని ప్రజారవాణా సంస్థకు చెందిన ఖాళీ స్థలాల లీజుకు టెండర్ల ఆహ్వానిస్తున్నట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ షేక్ కరిమున్నీసా బుధవారం తెలిపారు. ఆత్మకూరు–నెల్లూరుపాళెం ప్రధాన రహదారికి పక్కనున్న ఖాళీ స్థలాన్ని బిట్–1, బిట్–2, బిట్–3గా విభజించి 15 ఏళ్ల కాలవ్యవధితో వ్యాపారాల నిర్వహణకు అద్దె ప్రతిపాదికన కేటాయించేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని వివరించారు. ఈ నెల 25న నెల్లూరులోని ఆర్ఎం కార్యాలయంలో జరిగే సమావేశానికి ఆసక్తి కలిగిన వారు హాజరుకావాలని కోరారు. వివరాలకు 99592 25645, 91214 71259 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సాయం



ఆత్మకూరు: పట్టణంలోని హిల్‌రోడ్డు కాలనీకి చెందిన కేన్సర్ బాధితుడు అల్లాభక్షుకు ఆనం వివేకానందరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆనం కై వల్యమ్మ రూ.10వేలు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ట్రస్టు చైర్మన్ గంగినేని వాసు ద్వారా ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, పయ్యావుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ జేడీ ఆకస్మిక తనిఖీలు

సంగం: స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ఆ శాఖ జేడీ బీ మహేశ్వరుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు మంచి సేవలందించాలని సూచించారు. జిల్లాలో ఏడు వేల పశువులు మరణించగా, వైఎస్సార్ బీమా పథకం కింద రూ.4 కోట్లు అందజేసినట్లు తెలిపారు. రైతులు వైఎస్సార్‌బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డాక్టర్ సురేష్ బాబు, సిబ్బంది ఉన్నారు.

డీఎస్పీకి సన్మానం



ఆత్మకూరు: ఆత్మకూరు నూతన డీఎస్పీ ఎన్ కోటారెడ్డిని పట్టణానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, మైనార్టీ ఇన్‌చార్జి షేక్ పర్వీన్, ముజీబుల్లా పాల్గొన్నారు.

చికెన్ వ్యర్థాల పట్టివేత

ఆత్మకూరు: చేపలకు మేతగా వేసేందుకు తరలిస్తున్న చికెన్ వ్యర్థాలను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై సాయిప్రసాద్ తెలిపారు. బెంగళూరు నుంచి బుచ్చిరెడ్డిపాళేనికి మినీలారీలో 19 ప్లాస్టిక్ డ్రమ్ముల్లో వ్యర్థాలను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో నెల్లూరు–ముంబయి జాతీయ రహదారిపై శాంతినగర్ వద్ద తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. డ్రమ్ములోని వ్యర్థాలను పారబోయించి వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

రక్తదానం

చేజర్ల: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని నాగులవెల్లటూరులో వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 250 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు మురళీకన్నబాబు, రావి పెంచలరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ మస్తాన్, తిరుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఉదయగిరి: గండిపాళెంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. నెల్లూరుకు చెందిన చైతన్య జానపద కళాబృందం సభ్యులు బ్యాంకు, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు మేనేజర్ శోభన్‌బాబు, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని గుడిపాడు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. రూ.35 లక్షలతో నిర్మించి నూతన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాలను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల ద్వారా పారదర్శకంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నామని తెలిపారు. ఆర్‌బీకే ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, ఆర్‌బీకే వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల వాసులు తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, రాజవోలు సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నారసింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ సంధాని, వక్ఫ్‌బోర్డు వైస్‌చైర్మన్ షౌకాత్‌అలీ, ఎంపీటీసీ కాటం విజయలక్ష్మి, నాయకులు పులిమి వెంకట రమేష్‌రెడ్డి, కాటం తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, హజరత్తమ్మ, సూరా శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీటీ షబ్బీర్, జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో సరికొత్త చరిత్ర



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. ఎస్వీ పాళెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. స్థానిక సమస్యలపై చర్చించి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జగనన్న కాలనీలు, పక్కాఇళ్లు, అమ్మఒడి, ఆర్థిక భరోసా, రైతు భరోసా, సామాజిక పింఛన్లు, తదితర పథకాలతో పాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, తదితర పథకాలతో పేదింటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ ద్వారం వెంగమ్మ, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ యానాదిరెడ్డి, నాయకులు అన్నంగి వెంకటరమణయ్య, రఘురామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుందరరాజు, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’లో రూ.23.62 లక్షల అవినీతి



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

ఉదయగిరి: మండలంలో 2020–21, 2021–22 ఆర్థిక సంవత్సరాల్లో జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.20.63 కోట్లతో 1,103 పనులు చేపట్టారు. ఈ పనుల్లో రూ.23,62,888 మేర అవినీతి జరిగినట్లు నిర్ధారించి రికవరీ చేయాలని ప్రొసీడింగ్ అధికారి శ్రీహరిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులకు సంబంధించిన బహిరంగ ప్రజావేదికను బుధవారం నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను తనిఖీచేసి గుర్తించిన అవకతవకలను చదివి వినిపించారు. అవకతవకలపై విచారణ జరిపిన ప్రొసీడింగ్ అధికారి ఉపాధి సిబ్బంది నుంచి రూ.77,434 రికవరీ చేయాలని ఆదేశించారు. హౌసింగ్‌కు సంబంధించి రూ.15,92,484, పంచాయతీరాజ్‌కు సంబంధించి రూ.6.93 లక్షలు అవినీతి జరిగినట్లు నిర్ధారించి సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో వెల్లడైన అభ్యంతరాలను పదిహేను రోజుల్లో పరిష్కరించి తగిన ఆధారాలతో డ్వామాకు నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ గాయత్రి, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఏపీఓ వెలుగోటి శ్రీనివాసులు, ఎస్ఆర్పీ సుబ్బారావు, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోవర్ధన్, ఉపాధి సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆటో వితరణ



ఉదయగిరి: అప్పసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చే పరిసర గ్రామాల విద్యార్థుల కోసం దాతలు ఆటోను వితరణ చేశారు. దాతలు మన్నేటి వెంకటరెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, నల్లబోతుల సురేష్, జీ కొండారెడ్డి తమ సొంత నిధులతో సమకూర్చిన వాహనాన్ని పాఠశాల తల్లిదండ్రుల కమిటీకి బుధవారం అప్పగించారు. జెడ్పీటీసీ రామాంజనేయులు, ఉపసర్పంచ్ చిన్నయ్య, యూటీఎఫ్ నాయకులు కే చంద్రశేఖర్‌రెడ్డి, వీ తిరుపతయ్య, ఎస్‌కే రంతుజాని, హెచ్ఎం బీ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

జలదంకి: జలదంకి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పంట రుణాల మంజూరులో జరిగిన అవకతవకల విషయంలో రైతులకు అండగా ఉండి న్యాయం జరిగేలా చూస్తామని సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2012లో సొసైటీలో రైతులకు రుణాలు మంజూరు చేశారని తెలిపారు. అప్పట్నుంచి 2019 వరకు రుణాలను రెన్యూవల్ చేశారని చెప్పారు. 2019లో రైతులకు బ్యాంకు అధికారులు రుణాలు చెల్లించాలని నోటీసులు అందజేయగా, వారు కోర్టులో దావా వేశారని తెలిపారు. 2020లో తాను సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత రైతులకు రుణాల మంజూరులో జరిగిన అవకతవకల విషయాన్ని తెలుసుకుని వారికి అండగా ఉంటున్నానని తెలిపారు. రుణాల మంజూరుపై విచారణ చేపడుతున్న అధికారులు ఉన్నతాధికారుల సమక్షంలో నిజనిర్ధారణ కమిటీ వేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పీఏసీఎస్ యాక్ట్ 51 ప్రకారం విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు.

ఆర్డీఓకు వినతి

ఆత్మకూరు: అప్పారావుపాళెం పంచాయతీ కార్యదర్శి బీ నరసింహులు విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా కులంపేరుతో దూషించిన మల్లికార్జుననాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. కమిటీ సభ్యులు మట్లి సురేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, సిద్దం పెంచలనరసయ్య, కొండా చిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో పోస్టర్లను నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సోమశిల, మర్రిపాడు, ఏఎస్‌పేట ఎస్సైలు భోజ్యానాయక్, విశ్వనాథ్‌రెడ్డి, నరేష్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి బొకేలను అందజేశారు.

అన్ని రంగాల్లో మండలాభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి

ఆత్మకూరు: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఆత్మకూరు మండలాన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు–నేడు మొదటి విడత కింద 27 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రెండో విడత కింద 38 పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. మిగిలిన పాఠశాలలను మూడో విడతలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 572 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశామని వివరించారు. ఉపాధి కింద అంతర్గత రోడ్లు, పొలాల్లోకి రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలన్నారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం,ఎంపీడీఓ సీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, వైస్‌ఎంపీపీలు ప్రమీల, పెంచలరావు, ఎంఈఓ షేక్ నజీర్, ఈఓపీఆర్డీ ఉషారాణి, బట్టేపాడు సొసైటీ అధ్యక్షుడు వాశిపల్లి లక్ష్మిరెడ్డి, రాజేంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



చేజర్ల: విజేత జట్టుకు షీల్డు అందజేస్తున్న తూమాటి



సోమశిల: బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్సై



ఉదయగిరి: విజేతలకు బహుమతుల పంపిణీ

చేజర్ల: క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా గొల్లపల్లిలో నిర్వహించిన ఎంజీఆర్ మెమోరియల్ క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతగా చేజర్ల(తిమ్మాయిపాళెం), రన్నర్‌గా బోడిపాడు జట్లు నిలిచాయి. విజేత జట్టుకు తూమాటి వంశీకృష్ణారెడ్డి రూ.25వేలు నగదు, షీల్డును విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎస్సై మరిడి నాయుడు, తహసీల్దార్ విజయ్, వైస్‌ఎంపీపీ తిరుపతి నాయుడు,క్రికెట్ నిర్వాహకుడు కళ్యాణ్, నాయకులు అల్లంపాటి చిరంజీవిరెడ్డి, హజరత్‌నాయుడు, జీ రత్నయ్య, బుర్రా మస్తాన్‌రెడ్డి, ,శ్రీహరి, జయరామయ్య, ఎం పెంచలనాయుడు, రత్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

సోమశిల: యువత క్రీడల్లో రాణించాలని ఎస్సై భోజ్యానాయక్ పిలుపునిచ్చారు. సంక్రాంతిని పురస్కరించుకుని సోమశిల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. విజేతగా నిలిచిన సోమేశ్వర జట్టుకు అంగాధాల చెంచయ్య స్మారకార్థంగా కుమారుడు ప్రసాద్ (చిన్న) రూ.20వేలు నగదును ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. అలాగే సోమశిల ఉపసర్పంచ్ షేక్ మహబూబ్‌బాషా తన కుమారుడు రబ్బానీ స్మారకార్థంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. విజేతగా నిలిచిన ఉడత నాగరాజు జట్టుకు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు జే నారాయణ, కోడి నాగేషు, ముత్తంశెట్టి కృష్ణ, గుండుబోయిన ఏడుకొండలు యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉదయగిరి: చేజర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. విజేతగా నిలిచిన ఉదయగిరి జట్టుకు రూ.20,116, రన్నర్‌గా నిలిచిన అప్పసముద్రం జట్టుకు రూ.10,116, తృతీయ స్థానంలో నిలిచిన తిరుమలాపురం జట్టుకు రూ.5,116 అందజేశారు. జెడ్పీటీసీ మోదీ రామాంజనేయులు, నిర్వాహకుడు చేజర్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మర్రిపాడు: నెర్ధనంపాడులో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ పోటీల విజేతలకు చిన్నమాచనూరు వీఆర్వో రాజశేఖర్‌రెడ్డి బుధవారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 15 జట్లు పాల్గొనగా, కదిరినేనిపల్లి జట్టు ప్రథమస్థానం, పెద్దమాచనూరు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.



మర్రిపాడు: విజేత జట్టుకు బహుమతి ప్రదానం



వరికుంటపాడులో..

వరికుంటపాడు: యర్రంరెడ్డిపల్లిలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ పోటీల విజేతలకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. విజేతగా నిలిచిన గుడినరవ, రన్నర్‌గా నిలిచిన యర్రంరెడ్డిపల్లి జట్లకు నగదు బహుమతులు, షీల్డ్‌లు అందజేశారు. ఉపసర్పంచ్ వెంకయ్యనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు నాదెండ్ల రమేష్, ముల్లంగి శ్రీనివాసులు, దాసరి యర్రా ఓబయ్య, రవికుమార్, గంగవరపు ప్రసాద్ ,కమిటీ సభ్యులు మాచర్ల బ్రహ్మయ్య, బాలకేశవ, కిరణ్, శ్రీకాంత్, చీమలదిన్నె మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



మర్రిపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగవరపు లక్ష్మీదేవి బుధవారం తనిఖీ చేశారు. ఎంపీడీఓ నాగమణితో కలిసి అన్ని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యసేవలపై ఆరాతీశారు. గ్రామీణులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యసిబ్బందికి సూచించారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గంగవరపు శ్రీనివాసులనాయుడు, సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, చిలకపాడు సర్పంచ్ సిద్దంరెడ్డి రమాదేవి, వైద్యాధికారి కల్పన, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు తగవు

ఆత్మకూరు: తనతో పాటు ఎంపీడీఓ, జెడ్పీటీసీలపై అసత్య ఆరోపణలు చేస్తూ అప్పారావుపాళెం సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం సరికాదని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ ప్రసన్నలక్ష్మి, ఎంపీడీఓ సీ శ్రీనివాసులతో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సర్పంచ్ తనతో పలు తీర్మానాలపై బలవంతంగా సంతకాలు చేయించినట్లు ఆరోపించిందని, అసలు తీర్మానాలే ప్రతిపాదించనప్పుడు, బలవంతంగా సంతకాలు చేయించడం ఎలా జరుగుతుందన్నారు. పాలక సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో సర్పంచ్‌ను ఎప్పుడు దూషించామో ఆమె తెలపాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మద్దతుతో గెలుపొందిన ఆమె కొందరి ప్రలోభాలకులోనై గ్రామానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వచ్చినప్పుడు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు హాజరుకాలేదన్నారు. సర్పంచ్‌తో పాటు టీడీపీ మద్దతుదారులు తమపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అప్పారావుపాళెం ఎంపీటీసీ వేణమ్మ, వార్డు సభ్యులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారిణికి సన్మానం



సుష్మను సన్మానిస్తున్న బీటీఏ నాయకులు

కలిగిరి: అంతర్జాతీయస్థాయిలో జంప్‌రోప్ (స్కిప్పింగ్) పోటీల్లో తృతీయస్థానం సాధించిన కలిగిరి కేజీబీవీ విద్యార్థిని చిట్టేటి సుష్మను బహుజన టీచర్స్ అసోయేషన్ (బీటీఏ) నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. పడమరగుడ్లదొనలో నిర్వహించిన అభినందనసభలో బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమేష్ మాట్లాడారు.మారుమూల ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సుష్మ క్రీడల్లో అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటడం అభినందనీయమన్నారు.సుష్మకు చదువు, క్రీడల పరంగా భవిష్యత్తులో బీటీఏ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. బీటీఏ నాయకులు రమణయ్య, వేణుగోపాల్, ఆదినారాయణ, చిన్నయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



రక్త పరీక్షల మెషిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో అమరా బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన రక్త పరీక్షల మెషిన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు నిమిషాల్లోనే రక్త పరీక్ష చేసే మెషిన్‌ను సమకూర్చిన ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అమరా బచ్చుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేసి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను అందిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అల్లూరు ప్రభుత్వాస్పత్రిని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. 50 పడకలకు పెంచి ఏడుగురు వైద్యులు, 35 మంది సిబ్బందితో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఓపీలు సైతం పెరిగాయన్నారు. నెలకు దాదాపు 30 వరకు ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. రూ.7 కోట్లతో రెండో ఫ్లోర్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. గర్భిణులకు సురక్షిత కాన్పులు చేస్తున్నారని వివరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కే వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ శ్రీదేవి, కమిషనర్ ఫణికుమార్, ఎంపీపీ శశిరేఖ, వైస్‌ఎంపీపీ సురేంద్ర, నాయకులు సాధిక్ రెడ్డి, సామంతుల సురేష్‌రెడ్డి,ఊటు శ్రీకాంత్‌రెడ్డి, దైవాదీనం, పవన్‌రెడ్డి, షేక్ ఉస్మాన్‌షరీఫ్, తాండ్ర మల్లికార్జున, షేక్ కరిముల్లాషాఖాదర్, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉగాది నాటికి లక్ష్యాలు సాధించాలి



జలదంకి: రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ శీనానాయక్

బిట్రగుంట: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది నాటికి నిర్దేశిత లక్ష్యమైన 330 గృహాలను పూర్తి చేయాలని కావలి ఆర్డీఓ శీనానాయక్ అధికారులను ఆదేశించారు. బోగోలు, కొండబిట్రగుంట, కడనూతలలోని జగనన్న లేఅవుట్లను బుధవారం ఆయన పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో చర్చించారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలు సాధించే దిశగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చొరవ చూపాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యాల సాధనకు అన్ని శాఖల అధికారులు సహాయసహకారాలు అందించాలన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ లక్ష్మీనారాయణ, గృహనిర్మాణశాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

భూహక్కు పథకంపై అవగాహన

జలదంకి: కేశవరం పంచాయతీ పరిధిలోని రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంపై కావలి ఆర్డీఓ శీనానాయక్, తహసీల్దార్ సీహెచ్ పద్మావతి బుధవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రీసర్వే చేపడుతోందని తెలిపారు. రైతులు భూసమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి



రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్లను ప్రదర్శిస్తున్న ఎంవీఐ రాములు

సంగం: రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు కోరారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా సంగంలోని హైస్కూల్ సెంటర్ ఆటోస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతి వేగంగా వెళ్లడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చేయకూడదని సూచించారు.